క్లుప్తంగా

ఉచిత కంటి వైద్య శిబిరం


వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

కాగజ్‌నగర్‌టౌన్: కొత్తపల్లి వెంకట లక్ష్మి –చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ, కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ అనితల ఆధ్వర్యంలో పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. కంటి వైద్య శిబిరంలో 26 మందికి పరీక్షలు నిర్వహించగా 8 మందికి శస్త్రచికిత్సలకు బెల్లంపల్లికి రిఫర్ చేసి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆప్తమాలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్‌చార్జి గోపి ఉన్నారు.

మొరం వేసి.. గుంతలు పూడ్చి


గుంతలు పూడ్చుతున్న సిబ్బంది

కెరమెరి: మండలంలోని ఖైరీ గ్రామ పంచాయతీకి చెందిన ఆగుర్‌వాడ, ఇంద్రానగర్ గ్రామాల మధ్య రోడ్డుపై ఏర్పడిన గుంతలను మంగళవారం పూడ్చారు. ఎస్సై మధుకర్, ఎంపీడీవో అంజద్‌పాషా, తహసీల్దార్ భూమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్వేత గుంతలు ఏర్పడిన ప్రాంతాలను పరిశీలించారు. గుంతలు ప్రమాదకరంగా మారడంతో స్పందించిన అధికారులు ఇసుక, మొరం పోయించి గుంతలు పూడ్చారు.

'పార్టీ బలోపేతానికి కృషి'


సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని, బీజేపీ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున్ అన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు, బీజేపీ నాయకులు ఆయనను సన్మానించారు. మండల కార్యదర్శి ప్రహ్లాద్, ఉపాధ్యక్షుడు పోషన్న, మండల కార్యవర్గ సభ్యులు సంతోష్, రమేశ్, అనిల్, భజరంగ్ దళ్ సభ్యులు కోటేష్, నాయకులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'నంబాల బ్రిడ్జి సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా'


నంబాల బ్రిడ్జిని పరిశీలిస్తున్న శ్యాంనాయక్

రెబ్బెన: మండలంలోని నంబాల బ్రిడ్జి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల పర్యటించనున్న నేపథ్యంలో మంగళవారం ముంపు ప్రాంతాలు ఎన్టీఆర్ కాలనీ, రేకులగూడతో పాటు నంబాల బ్రిడ్జిని సందర్శించారు. రేకులగూడలో కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. నంబాల మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


డీటీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న వర్కర్లు

ఆసిఫాబాద్‌రూరల్: గిరిజన హాస్టల్‌లో పని చేస్తున్న వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో డీటీడీవో రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ వర్కర్ల వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పొలాల పండుగకు లోపు పెండింగ్ వేతనాలను చెల్లించి న్యాయం చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కర్లు ప్రభాకర్, ప్రేమ్ దాస్, నాగేశ్వరి, దేవి, సంతోష్, కోటయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు చెక్ పడేనా?

- వరదలతో తీవ్రంగా పంట నష్టం
- అధ్వానంగా రహదారులు
- నేడు మంత్రి 'జూపల్లి' పర్యటన


పెసరికుంట గ్రామాన్ని సందర్శించిన డీఎస్పీ


వరదలకు గిరవెల్లిలో వాడిపోయిన పత్తి పంట

దహెగాం: మండలంలో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పంటలు నీటమునిగాయి. రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మండలవాసులు ఆశలు పెట్టుకున్నారు.

పరిహారానికి వేడుకోలు..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇట్యాల, కోత్మీర్, పెసరికుంట, బీబ్రా, ఐనం, దహెగాం, ఒడ్డుగూడ, అమరగొండ, గెర్రె, గిరవెల్లి, కర్జి గ్రామాల్లో అధికంగా పంట నష్టం జరిగింది. పంట నష్టం సర్వేను వ్యవసాయాధికారులు చేపడుతున్నారు. ఇప్పటి వరకు మండలంలో సుమారు 3వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. ఇంకా సర్వే కొనసాగుతోంది. కాగా మంత్రి పర్యటన నేపథ్యంలో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

నిలిచిన రోడ్డు పనులు..

దహెగాం నుంచి కోత్మీర్ వరకు సింగిల్ రోడ్డు ఉండగా ఎడాదిన్నర క్రితం రూ.30 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కానీ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. కేవలం కల్వర్టులు మాత్రమే నిర్మించి పనులు నిలిపివేశారు. దీంతో కాగజ్‌నగర్ పట్టణానికి ప్రయాణం నరకంగా మారింది. రోడ్డు సక్రమంగా లేనందున ఆర్టీసీ బస్సు సేవలకు మండలవాసులు దూరంగా ఉన్నారు. దీంతో మంత్రి పర్యటనతోనైనా మండల

నేడు పర్యటన..

ఇటీవల భారీ వర్షాలకు పెద్దవాగు, ఎర్రవాగులు ఉప్పొంగడంతో నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు మండలంలోని పెసరికుంట గ్రామంలో పర్యటించనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం డీఎస్పీ రామానుజం పెసరికుంట గ్రామాన్ని సందర్శించారు.

పెంచికల్‌పేట్ మండలంలో..

పెంచికల్‌పేట్: పెద్దవాగు వరదలతో మండలంలోని గుండెపల్లి, కమ్మర్‌గాం, నందిగామ గ్రామాల్లో పెద్ద ఎత్తున పంటలు నీట మునిగి వాడిపోయాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సుమారు 300 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గత నెలలో వచ్చిన ప్రాణహిత వరదలు, ఇప్పుడు పెద్దవాగు వరదలతో పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన పంటల సర్వే నిర్వహించాలని పలుమార్లు విన్నవించినా నేటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నష్టపోయిన పంటల సర్వే నిర్వహించి పరిహారం అందించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని మండలవాసులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం


కాగజ్‌నగర్‌టౌన్: ర్యాలీలో ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండె డాగ్యురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాగజ్‌నగర్ ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: ప్రపంచ ఫొటోగ్రఫీ 186వ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్, వాంకిడి ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్స్ పితామహుడు లూయిస్ మండె


ఆసిఫాబాద్‌అర్బన్: డాగ్యుర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటో, వీడియో గ్రాఫర్స్

డాగ్యుర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు సమీర్, సభ్యులు సందీప్, వివేక్, రాజేశ్, సతీశ్, ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'డీజేలకు అనుమతి లేదు'

నార్నూర్: గణేశ్ ఉత్సవాలకు డీజేలకు అనుమతి లేదని ఒకవేళ ఎవరన్నా డిజే వినియోగిస్తే రూ. 5 లక్షల జరిమానా విధిస్తామని సీఐ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలో రాజులగూడ గ్రామంలోని సుమన్‌బాయి ఫంక్షన్‌హాల్‌లో శాంతిక మిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సై అఖిల్, రాయి సెంటర్ జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి మోక్షమెప్పుడో.!

సిర్పూర్(టి) మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులు, వ్యాపారస్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన స్వచ్ఛ భారత్ మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మాణం పూర్తయ్యి నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. నియోజకవర్గ ప్రజలతో పాటు సమీపంలోని మహారాష్ట్ర గ్రామాల ప్రజలు బస్టాండ్, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ. 3లక్షల నిధులతో మరుగుదొడ్లు నిర్మించినా నిరుపయోగంగా మారాయని, వెంటనే వాటిని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. - సిర్పూర్ (టి)



పొంచి ఉన్న ప్రమాదం


దహెగాం: మండలంలోని గిరవెల్లి, కర్జి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. దీంతో ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కోతకు గురైన కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

'అధికారుల నిర్లక్ష్యంతో యూరియా కొరత'

బెజ్జూర్: వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో మండల రైతులకు యూరియా బస్తాలు అందడం లేదని బీఆర్ఎస్ నాయకుడు అర్షద్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి ఇప్పటివరకు రైతులకు సరిపడా యూరియాను వ్యవసాయ అధికారులు అందించలేదన్నారు. అధికారులు స్పందించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కౌటాల: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఖాళీగా ఉన్నత అతిథి అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారి పవిత్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో సోషల్ సబ్జెక్టు ఒక్క పోస్టు ఖాళీగా ఉందని, బీఈడీ పాటు టెట్ పూర్తి చేసిన మహిళ అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 22వ తేదీలోగా కౌటాల కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఎక్కాహం


భజన చేస్తున్న గ్రామస్తులు, యువకులు

బెజ్జూర్: మండలంలోని చిన్న సిద్దాపూర్ గ్రామంలోని పోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు 24 గంటల పాటు ఎక్కాహం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, పెద్దలు ఉదయం ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా గురుదత్తు బాపూజీ పురోహితుడితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఎక్కాహం ముగించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటల పరిశీలన


దహెగాం: పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఈవో


కౌటాల: పంటలు పరిశీలిస్తున్న ఏవో ప్రేమలత

దహెగాం: మండలంలో గిరవెల్లి, కర్జి గ్రామాల్లో వరదల వల్ల నష్టపోయిన పత్తి పంటలను మంగళవారం ఏఈవో సుష్మిత పరిశీలించారు. వరదల వల్ల రైతులు ఎన్ని ఎకరాల్లో నష్టపోయారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన పంటల వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. వరదల వల్ల తీవ్రంగా నష్టపోయామని, ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకున్నారు.

కౌటాల: మండలంలోని తాటిపల్లి గ్రామంలో వరద నీటిలో మునిగిన పత్తి పంటలను మండల వ్యవసాయాధికారి ప్రేమలత పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రాణహిత, పెన్‌గంగా, వార్ధా నదులు ఉప్పొంగి ప్రవహించడంతో పరిసర ప్రాంతాల్లోని పంటల్లో వరదనీరు చేరిందని తెలిపారు. వరి, పత్తి, కంది, మిర్చి పంటల్లో వరద నీరు చేరడంతో మండలంలోని వీరవెల్లి, భాలేపల్లి, మొగడ్‌దగడ్, వీర్దండి, గుండాయిపేట్, తుమ్మిడిహెట్టి గ్రామ శివారుల్లో పంటలు నష్టపోయినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 374 మంది రైతులకు చెందిన 932.5 ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు అంచనా వేశామన్నారు. ఏఈవోలు ఘనశ్యాం, కవిత, కల్పన, సిద్ధార్థ, రైతులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: మండలంలో ఆయా గ్రామాలలో నష్టపోయిన పంటలను మండల వ్యవసాయాధికారి కార్తీక మంగళవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు భారీగా దెబ్బతిన్నాయి. మండలంలోని కోర్సిని, బూరెపల్లి, శివపెల్లి, గూడెం, దిందా, బూరుగూడ గ్రామాల శివార్లలోని పంట భూములను పరిశీలించారు. రైతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మండలంలో వరి, పత్తి పంటలు సుమారు 600 ఎకరాలలో నష్టపోయినట్లుగా అంచనా వేస్తున్నామని తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లుగా వివరించారు. ఏఈవో జ్ఞానేశ్వర్, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

కాగజ్‌నగర్‌టౌన్: ఉపాధ్యాయులు బోధన అభ్యసన సామగ్రిని ఉపయోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంపీడీవో కోట ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సర్ సిల్క్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో మండలస్థాయి బోధన అభ్యసన సామగ్రి మేళ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎంఈవో వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో 91 పాఠశాలల్లోని ఉపాధ్యాయులు మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో 10 మంది ఉపాధ్యాయులను జిల్లాస్థాయికి ఎంపిక చేశామన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అనురాధ, ప్రమీల, వెంకటరాజయ్య, చంద్రశేఖర్, అమరేందర్, రవీందర్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.


మేళాలో ప్రదర్శనలు పరిశీలిస్తున్న అధికారులు

ఎమ్మెల్యే దీక్షకు పద్మశాలీల మద్దతు

కాగజ్‌నగర్‌టౌన్: జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ని పూర్తిగా రద్దు చేయాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు చేపట్టిన దీక్షకు పట్టణ పద్మశాలి సంఘం నాయకులు మంగళవారం మద్దతు పలికారు. పద్మశాలి సంఘం వ్యవస్థాపకులు సిందం చంద్రయ్య, నాయకులు నల్ల కనకయ్య, రాపెల్లి సదానందం, గుల్లపల్లి నాగేశ్వర్‌రావు, కొంగ సత్యనారాయణ, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడదాసు మల్లయ్య, నూతి సుదర్శన్, కొంపల్లి సుదర్శన్, శంకరయ్య, సిందం శ్రీనివాస్, రమేశ్, భీమయ్య, నారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


మద్దతు తెలుపుతున్న సంఘం నాయకులు

'ఇళ్ల మంజూరుపై ఆరోపణలు సరికాదు'

వాంకిడి: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకుడు ఎలగతి సుచిత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీ సభ్యులపై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పార్టీ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చిన వ్యక్తి ఎక్కడ దాక్కున్నాడోనన్నారు. ఆరోపణలు మాని నిజానిజాలపై చర్చకు రావాలన్నారు. నాయకులు గుర్నులె మెంగాజీ, మండోకార్ అనిల్, సెల్వాట్‌కార్ పెంటు, కినక సోము, బెండారే కృష్ణ, సామల రమేశ్, జాడి సామ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గుర్నులె నారాయణ

బీజేపీ నాయకుల అరెస్ట్

వాంకిడి: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలతో బీజేపీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వగా మంగళవారం పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో బీజేవైయం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ పోలీస్‌స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి అనుచరులకే ఇళ్లు మంజూరు చేశారని ఆరోపించారు. దీనిపై నిలదీసేందుకు ముట్టడి కార్యక్రమం చేపట్టగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం సరికాదన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. నాయకులు మండోకార్ వికాస్, దుర్గం అక్షయ్, గణేశ్, అవినాష్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎలగతి సుచిత్

పంచశీల మార్గాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వాంకిడి: బుద్ధ భగవానుడు చూపిన పంచశీల మార్గాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్ అన్నారు. భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన 'బౌద్ధ ఆచార్య ధమ్మ ప్రచారక్' కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న అశోక్ మహోల్కర్, జాడె పాండు, దుర్గం శ్యాంరావులను మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మంగళవారం సన్మానించారు. నాయకులు జైరాం ఉప్రె, దుర్గం దుర్గాజీ, రోషన్, ప్రతాప్, నానాజీ, దుర్గం మనోజ్, భీంరావు, అన్నారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న బౌద్ధ సంఘం నాయకులు

హై ఓల్టేజీతో ఇబ్బందులు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని వార్డు నం.4 విజయబస్తీలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయంతో పాటు హై ఓల్టేజీ వస్తుండడంతో ఇంట్లోని సామగ్రి కాలిపోతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. మంగళవారం ఒకేసారి హైఓల్టేజీ రావడంతో కాలనీలోని సుమారు 10 ఇళ్లల్లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, విలువైన వస్తువులు ఫ్యాన్లు, ఏసీలు, స్విచ్ బోర్డులు కాలిపోయాయని, విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.


హైఓల్టేజీతో కాలిపోయిన ఫ్యాన్